తేది: 06-03-2009.

# "నేను ఊహించినవి నిజంగా జరిగాయి"

❖ **నిజంగా జరిగినటువంటి అత్యంత ఆసక్తికరమైన సంఘటనలు.**

❖ 2004 వ సం॥లో **WORLD2015** సినిమా స్క్రిప్టును వ్రాశాను. అందులో నేను ఊహించి వ్రాసినవన్నీ ఒక్కొటొక్కటిగా నిజంగా జరుగుతున్నాయి.

**ఉదా: 1)** హీరో చిరంజీవి (స్క్రిప్టులో బ్యాట్స్‌మెన్) ఇంగ్లాండ్ జట్టుతో జరిగిన క్రికెట్ మ్యాచ్‌లో ప్రతీ బాల్‌ను 'సిక్సర్' కొట్టినట్టుగా వ్రాశాను.

❖ 2008 వ సం॥లో యువరాజ్ సింగ్ (ఇండియా బ్యాట్స్‌మెన్) ఇంగ్లాడ్‌తో జరిగిన 20-20 క్రికెట్ మ్యాచ్‌లో నిజంగానే వరుసగా ఆరు బంతులో ఆరు 'సిక్సర్'లు సాధించాడు. **నిజంగా జరిగింది.**

**ఉదా: 2)** వరుసగా ఆరు **"ఆస్కార్ అవార్డులు"** (2009-2014) ఇండియా సినిమాలకే వస్తాయని వ్రాశాను.

2009 వ సం॥లో **"స్లమ్‌డాగ్ మిలియనీర్"** అనే ఇండియా జాతీయ సినిమాకు ఎనిమిది (8) "ఆస్కార్ అవార్డు"లు వచ్చాయి. **నిజంగా జరిగింది.**

**ఉదా: 3)** మత విధ్వంసకారులు ఇండియాలో విపరీతమైన ప్రాణ నష్టాన్ని, ఆస్థినష్టాన్ని విధ్వాంసాల ద్వారా కలిగిస్తారని వ్రాశాను. **నిజంగా జరిగింది.**

**ఉదా: 4)** నక్సలైట్లు (మావోయిస్టులు) రెచ్చిపోయి తీవ్రస్థాయిలో హింసాత్మక సంఘటనలకు పాల్పడినట్లు వ్రాశాను. **నిజంగా జరిగింది.**

❖ అందులో వ్రాసినటువంటి **(WORLD2015)** ప్రతీదీ జరిగింది.

❖ మిగిలినవి ఏమైనా ఉంటే జరిగి తీరుతాయి.

❖ ఇది నా నమ్మకమైన ఊహ మాత్రమే.

❖ నా వద్ద ఎలాంటి 'టెలీపతి' లేదు.

*వ్రాసినవారు:*

**జె. చంద్రారెడ్డి**

(వెబ్‌సైట్ ఫౌండర్),

తేది: 06-03-2009.

**ఉదా:** ఈ సీన్స్‌లో (తరువాత పేజీల్లో), జూనియర్ నందమూరి తారక రామారావుకు '9999' నెంబర్ పని చేయదని వ్రాశాను. నేను వ్రాసిన తర్వాత ఇరవై రోజులు తిరగకముందే (ఇరవై రోజుల్లోపే) యాక్సిడెంట్ జరిగింది.

**జె. చంద్రారెడ్డి**

తేది: 19-06-2009.

**హాలీవుడ్ నుండి టాలీవుడ్ వరకు ఎవరికైనా నిర్మాతలకు, నిర్మాణ సంస్థలకు, దర్శకులకు, హీరోలకు మొదలగు వారికి స్క్రిప్టులు కావాలనుకుంటే సంప్రదించండి.**

email : jcr_world2015@ymail.com
email : jcrworld2015@rediffmail.com
email : jcrworld2015@in.com
email : jcrworld2015@gmail.com

❖ అన్నీ భారీ బడ్జెట్ సినిమాలే.

**షరతు :** ప్రపంచవ్యాప్తంగా సినిమా వసూళ్ళద్వారా వచ్చే లాభంలో 50% డబ్బులు ఇచ్చేవారికి మాత్రమే స్క్రిప్టులు వ్రాసి ఇస్తాను. నేను తీసుకోబోయే రెమ్యూనరేషన్‌లో 50% డబ్బును పేద ప్రజలకు ఇస్తాను. నా జీవితాంతం ప్రతీ సినిమాకు తీసుకోబోయే రెమ్యూనరేషన్‌లో 50% డబ్బును పేదలు, రోగులు, వృద్ధులు, అనాదలు, వికలాంగులు, పేద విద్యార్థులు మొదలగు వారికి ఇస్తాను.

❖ నేను వ్రాసే స్క్రిప్టులు ప్రపంచంలోని ఏ దేశం వారైనా, ఏ భాషలోనైనా సినిమాను నిర్మించుకోవచ్చును. కథ-కథనం-మాటలు ఆ విధంగా ఉంటుంది. నేను ఇంగ్లీషులో (లేదా తెలుగులో) వ్రాసి ఇస్తాను. మీరు మీ యొక్క బాషల్లోకి అనువదించుకోగలరు.

❖ నా షరతులకు ఒప్పుకున్నవారికి బ్యాంకు అకౌంట్ నెంబర్ ఇస్తాను. అకౌంట్‌లో కొంత డబ్బును వేసి, అగ్రిమెంట్ లెటర్‌ను నాకు ఈ-మెయిల్ ద్వారా పంపించిన తర్వాత నేను స్క్రిప్టును వారి యొక్క ఈ-మెయిల్‌కు పంపిస్తాను.

❖ నేను వ్రాసిన స్క్రిప్టులతో నిర్మించిన సినిమాలు ప్రపంచవ్యాప్తంగా వేల కోట్ల రూపాయలు వసూలు చేస్తాయి.

**నా ఇష్టమైన హీరో జూనియర్ నందమూరి తారక రామారావు (టాలీవుడ్ హీరో)**

❖ 'జూనియర్ నందమూరి తారక రామారావు' కోసం ఒక స్క్రిప్టును వ్రాశాను. టైటిల్ మాత్రం ఇప్పుడే బహిర్గతం చేయను.

❖ స్క్రిప్టులోని మూడు సీన్స్‌ని (సన్నివేశాలు) విడుదల చేశాను. కేవలం మూడు మామూలు సన్నివేశాలు ఇలా ఉంటే, అత్యద్భుతమైనటువంటి సన్నివేశాలతో కూడినటువంటి సినిమా-స్క్రిప్టు ఏ విధంగా ఉంటుందో ఊహించుకుంటేనే చాలా ఆశ్చర్యంగా ఉంటుంది.

❖ నా యొక్క ఆలోచనలు, డైలాగ్స్ ఏ విధంగా ఉంటాయో ఈ క్రింది మూడు సీన్స్ (సన్నివేశాలు) చదివిన వారందరికీ అర్థమవుతుంది.

❖ ఈ క్రింది మూడు సీన్లను చదివి సినిమా (స్క్రిప్టు) మొత్తం ఎలా ఉంటుందో ఊహించడం ప్రపంచంలోని ఏ రచయిత వల్ల కాదు. ఊహకు అందని విధంగా ఉంటుంది. ఊహించడం వృధా ప్రయత్నం.

**నోట్ :** అధనంగా మరో సన్నివేశాన్ని జతపరచడమైనది. (తెలుగులో)

*వ్రాసినవారు:*

**జె. చంద్రారెడ్డి**

(www.World2015.org)

తేది: 06-03-2009.

# <u>అంతర్జాతీయస్థాయి స్క్రిప్టు</u>

## <u>Scene No : 1</u>

తేది: 06-03-2009

అది ఒక ఇంటర్నేషనల్ హైవే రోడ్.

ఆ రోడ్డు పైన చాలా మంది నిలబడి ఉన్నారు.

లెక్కపెట్టలేనంత మంది ఉన్నారు.

అక్కడికి ఒక కారు వచ్చింది, ఆగింది.

అందులో నుండి జూనియర్ నందమూరి తారక రామరావు యొక్క మేనేజర్ xyz దిగాడు.

కారులో నుండి ఆ తర్వాత జూనియర్ నందమూరి తారక రామారావు దిగాడు.

ఇద్దరూ నడుచుకుంటూ; నిలబడి ఉన్నటువంటి మనుషుల వద్దకు (వస్తుంటారు) వస్తున్నారు.

**<u>N = Jr. NTR</u>** **<u>XYZ = Manager.</u>**

**N** = వీళ్ళంతా ఎవరు ?

**XYZ** = ప్రపంచంలో ఉన్న మొత్తం అవినీతిపరులు.

**N** = ఆశ్చర్యపోయాడు (కొన్ని క్షణాలు)

టైం చూశాడు. ఉదయం 9:00 గం॥లు అయింది.

ఇంత మంది worst & waste persons ఇక్కడికి ఎలా వచ్చారు?

రాజకీయ నాయకులు బహిరంగ సభల కోసం కార్లు, జీబులు, వ్యాన్లు, బస్సులు, లారీలు, ఆటోలు పంపించి బ్రతిమలాడితేనే జనం రావట్లేదు.

అలాంటిది ఇంతమంది ఇక్కడికి రావడమా?

ఆశ్చర్యంగా ఉంది.

(నడుస్తూనే).

**XYZ** = ఊరికే రాలేదు.

**N** = మరి...!

**XYZ** = గోల్డ్ బిస్కెట్లు, డైమండ్స్, బ్లాక్‌మనీ, రిజిస్టర్ డాక్యుమెంట్లు ఇస్తామని చిన్న అబద్ధం చెప్పి ఆశ చూపెడితే ఇంతమంది వచ్చారు.

**N** = మళ్ళీ ఆశ్చర్యపోయాడు...!

**XYZ** = ఆశ... అత్యాశ... ఇలా ఉంటుంది. మనీ పేరు చెబితే చాలు తమను తామే మైమరచి పోయారు. గోల్డ్ బిస్కెట్లు, మనీ, డైమండ్స్, రిజిష్టర్ డాక్యుమెంట్లకోసం బుద్ధిమంతుల్లాగా నిల్చున్నారు. వెదవలకు కనీసం మంచినీళ్ళు ఇవ్వకున్నాగాని మంచి క్రమశిక్షాణతో క్యూ పద్ధతిలో నిలబడ్డారు. ఒక్క మాటలో చెప్పాలంటే జూనియర్ నందమూరి తారక రామారావు క్రొత్త సినిమాకు ప్రేక్షకులు టికెట్లుకోసం క్యూలో నిబడ్డట్టు అన్నమాట!

**N** = జోకా...

**XYZ** = కాదు, సీరియస్

**N** = ఇదే క్రమశిక్షణ మంచి పనుల్లో ఉంటే ప్రపంచం నాశనమయ్యేది కాదు.

(ఇద్దరూ ఇలా నడుస్తూనే ఉన్నారు. నిలబడ్డ వారి క్యూ పూర్తవటం లేదు.

టైం చూశాడు.
మధ్యాహ్నం 1:00 గంట అయింది. అలసిపోయాడు).

**XYZ** = (జూనియర్ నందమూరి తారక రామారావు అలసిపోవడాన్ని గమనించి (తర్వాత), జేబులోంచి మొబైల్ ఫోన్ తీసి కాల్ చేశాడు. లైన్ కలిసింది.)
హలో, ఒక్క గంటలో హెలికాప్టర్ ఇక్కడ ఉండాలి.
పంపించండి. (లైన్ కట్ చేశాడు).

**N** = ఇంకెంతమంది ఉన్నారు ?

**XYZ** = ఇప్పటి వరకు కనీసం ఒక్క అవినీతి పరులే పూర్తి కాలేదు.
ఇంకా దొంగనాకొడుకులు, దోపిడీదారులు, లంచగొండి వెదవలు, వైట్‌కాలర్ నేరగాళ్ళు, స్కాం లీడర్లు, తీవ్రవాదులు, మావోయిస్టులు, స్వార్థపరులు......

**N** = ఆపు.

**XYZ** = చెప్పడం ఆపేశాడు

**N** = పూర్తవ్వాలంటే ఎంత టైం పడుతుంది ?

**XYZ** = నడిచివెళ్ళాలంటేనా ?

**N** = ఆc

**XYZ** = ఈ జీవితకాలం సరిపోకపోవచ్చు.

**N** = మళ్ళీ ఆశ్చర్యపోయాడు. (రెండు క్షణాలు)

**XYZ** = ప్రపంచం మొత్తం ఇంటర్నేషనల్ హైవేలు అన్నీ వీళ్ళతోనే నిండిపోయాయి.
హెలికాప్టర్‌లో తిరిగితేనే కనీసం ఎనిమిది '8' రోజులైనా పడుతుంది.

**N** = అందుకోసమేనా ఇంతకు ముందు కాల్ చేశావు.

**XYZ** = అవును.

**N** = (టైం చూశాడు. మధ్యాహ్నం 2:00 గంటలు అయింది.
అంతలోనే అక్కడికి హెలీకాప్టర్ వచ్చింది.
హెలీకాప్టర్ వద్దకు జూనియర్ నందమూరి తారక రామారావు, XYZ లు వెళ్ళారు).

**N** = హెలీకాప్టర్ ఎక్కబోయి అనుమానంతో ఆగిపోయాడు.
(ఐదు క్షణాల తర్వాత),
XYZ తో...
వాకింగ్ చేస్తే ఎక్సర్‌సైజు చేసినట్టుగా, హెలీకాప్టర్‌లో వెళితే విహారానికి వెళ్ళినట్టుగా ఉంటుంది తప్ప ఫలితముండదు.
వీళ్ళందరినీ ఏదో ఒకటి చేయాలంటే ఒక్కడి వల్ల అవుతుంది.
వాడి మైండ్ ఓ సూపర్ కంప్యూటర్.

**XYZ** = పేరు ?

**N** = చంద్రారెడ్డి.

**XYZ** = ఏం చేస్తుంటాడు ?

| | | |
|---|---|---|
| **N** | = | వ్రాస్తుంటాడు. |
| **XYZ** | = | ఏంటీ? (వ్యంగ్యంగా) |
| **N** | = | వ్రాస్తుంటాడు. వాడు ఒక రైటర్. |
| **XYZ** | = | ఒక రైటర్ ఈ ప్రపంచాన్ని మారుస్తాడా...? |
| | | వీళ్ళందరినీ... |
| | | ఈ సన్నాసులందరినీ... |
| | | జోక్... పెద్దజోక్... |
| **N** | = | వాడివల్లే అవుతుంది. |
| **XYZ** | = | వాడు అంత సమర్థుడా...? |
| **N** | = | అవును. |
| **XYZ** | = | నాకయితే అనుమానమే..., |
| **N** | = | హీరో క్యారెక్టర్ లేకుండా సినిమా తీయవచ్చా...? |
| **XYZ** | = | చాలా కష్టం. |
| **N** | = | వాడు వ్రాశాడు. |
| **N** | = | హీరోయిన్ క్యారెక్టర్ లేకుండా సినిమా తీయవచ్చా...? |
| **XYZ** | = | కొంచెం కష్టం. |
| **N** | = | వాడు వ్రాశాడు. |
| **N** | = | మళ్ళీ అదే సినిమాను ఏ మాత్రం మార్చకుండా హీరోను పెట్టి తీయవచ్చా ? |
| **XYZ** | = | మహా కష్టం. |
| **N** | = | వాడు వ్రాశాడు. |
| **N** | = | అదే సినిమాలో నటించిన క్యారెక్టర్లందరికీ సినిమా మొత్తం కనీసం ఒక్కరికి కూడా పేరు లేకుండా, |
| | | పేరు పెట్టి పిలిచే సందర్భం లేకుండా స్క్రిప్టును వ్రాయడం ఎవరివల్లనైనా అవుతుందా..? |
| **XYZ** | = | బ్రహ్మ కష్టం. |
| **N** | = | వాడు వ్రాశాడు. |
| **N** | = | డబ్బు లేకుండా మనుషులందరూ బ్రతకగలరా...? |
| **XYZ** | = | అసాధ్యం.... బ్రతకలేరు. |
| **N** | = | ఎలా బ్రతకాలో వాడు వ్రాశాడు. |
| **N** | = | కులం, మతం, పదవులు, అధికారం, పరిపాలన లేకుండా బ్రతకగలమా...? |
| **XYZ** | = | చాలా చాలా చాలా కష్టం. |
| **N** | = | వాడు వ్రాశాడు. |
| | | ప్రపంచంలో ఉన్న సమస్యలన్నింటినీ అంతం చేసి, మన ప్రపంచాన్ని మార్చివేసి చూపించాడు. |
| | | ఇవన్నీ కేవలం ఒకే ఒక్క 'world2015' స్క్రిప్టులో వాడు మామూలోడు కాదు. |
| | | మొండి. జగమొండి. |

ఇలా ఎన్నని చెప్పను ?
ప్రపంచాన్ని, ఈ వ్యవస్థనే మార్చేసి చూపించాడు.
చాలా అసాధ్యాల్ని సాధ్యమే అని స్క్రిప్టులో నిరూపించాడు.
గిన్నీస్ వరల్డ్ రికార్డు కోసం ప్రయత్నం చేశాడు.

**XYZ** = రికార్డు వచ్చిందా ?

**N** = రాలేదు.
కానీ ఓ లెటర్ వచ్చింది.

**XYZ** = లెటరా...? (అనుమానంగా)

**N** = మ్యాటర్ మొత్తం అందులోనే ఉంది.
రికార్డు కంటే వందరెట్లు ఎక్కువ.

**XYZ** = ఏంటో ? (వ్యంగ్యంగా)

**N** = **దీనిని ఒక గిన్నీస్ వరల్డ్ రికార్డుగా అంగీకరించజాలమని నీకు తెలియపరచటానికే భయపడుతున్నాము.**
**అని పంపించారు.**

**XYZ** = వీడు కొంచెం తేడాగా ఉన్నాడు.

**N** = కొంచెం కాదు. చాలా చాలా తేడా.
ఈ ప్రపంచంలోనే అందరికంటే చాలా తేడా.
అసాధ్యాలన్నింటినీ ఏ మాత్రం కష్టపడకుండా చాలా ఇష్టంగా సాధ్యం చేస్తాడు.
"world2015" స్క్రిప్టును చదివితే మొత్తం అర్థమవుతుంది.

**XYZ** = నెంబర్ చెప్పు.

**N** = 9885838888

**XYZ** = (కాల్ చేశాడు. దయల్ అయింది).

**JCR** = మొబైల్ ఆన్ చేశాడు.

**XYZ** = చంద్రారెడ్డి!
ఏం చేస్తున్నావు.

**JCR** = నేను ఒకే ఒక్క పని చేస్తాను.(ఎల్లప్పుడు).

**XYZ** = వ్రాస్తున్నావా?

**JCR** = యా. (అవును)

**XYZ** = నిన్న Jr. NTR రమ్మంటున్నాడు.
హెలికాప్టర్ పంపిస్తున్నాం. వచ్చెయ్.

**JCR** = OK.
(హెలికాప్టర్ బయలుదేరింది.గాల్లోకి లేచింది.)

**XYZ** = (NTR తో)
వీడి నెంబర్ కూడా హైలెట్‌గా ఉంది.

9885838888, 10 డిజిట్స్‌లో 7డిజిట్స్ ఎనిమిదులే.

N = తప్పు.ఎనిమిది ఎనిమిదులు. ALL EIGHTS.

XYZ = ఎనిమిది ఎనిమిదులా? ALL యైట్సా! ఎట్లా..!?

N = ఏడు ఎనిమిదు పోగా మిగిలిన మూడు డిజిట్స్ 9,5,3,ఇవే కదా

XYZ = అవును.

N = 9+5+3=17.......1+7=8

అంటే ఎనిమిది ఎనిమిదులు ALL EIGHTS అన్నమాట.

వాడి సక్సెస్ నెంబర్ ఎనిమిది.

అందుకే ఆనెంబర్ తీసుకున్నాడు.

ఆ నెంబర్‌లో చిన్న లోపం కూడా ఉన్నదట..!

XYZ = వీడు కొంచెం కాదు. చాలా చాలా చాలా తేడా.

N = వాడికి సంఖ్యా శాస్త్రం తెలుసు (న్యూమరాలజీ)

దాని ద్వారనే నా పాతమొబైల్ నెంబర్‌ను కనిపెట్టేశాడు.

XYZ = ఎలా?

N = ఒక వైట్ పేపర్ ఇవ్వు.

XYZ = ఇచ్చాడు.

N = పేపర్‌ను తీసుకుని వ్రాసి చూపించాడు.

9 8667 23409 # ఇది నా పాత పర్సనల్ నెంబర్

27 # "గూగుల్" కంటే ఫాస్ట్‌గా సర్చ్‌చేశాడు.

2+7 # ఇందులో చిన్న లోపం ఉంది.

9 9 9 9 6) కి 7) శత్రుసఖ్య, ప్రక్క, ప్రక్కన వచ్చాయి.

76 = ఇలా ఉండొచ్చు.

67 = ఇలా ఉండరాదు.

నాకున్నటువంటి అన్ని కార్ల నెంబర్ చెప్పు ?

XYZ = 9999

N = మొబైల్ నెంబర్‌తో సరిపోయిందా ?

XYZ = సరిపోయింది.

N = మా తాత సీనియర్ నందమూరి తారక రామారావు ఇష్టపడే నెంబర్,

నేను ఇష్టపడే నెంబర్,

మేమంతా ఇష్టపడే నెంబర్ 9999.

అయినప్పటికీ అందరికీ ఒకే నెబంర్ పని చేయదట.

పుట్టిన తేదీని బట్టి నెంబర్లు వాడుకోవాలట!

నా మొబైల్ నెంబర్‌లో '9' డిజిట్స్ ఉన్నాయి.

98667 234 09 9 డిజిట్స్ 9 కి 9 అదే సంఖ్య

మొత్తం కలిపితే 54 ---- 5 + 4 = 9
అంతలోనే హెలీకాప్టర్ అక్కడికి వచ్చింది.
అందులో నుండి చంద్రారెడ్డితోపాటు మరొకతను దిగాడు.

**XYZ** = మన సుత్తి తర్వాత...... వాడు దిగాడు.

**N** = సరే
జూనియర్ నందమూరి తారక రామారావు వద్దకు చంద్రారెడ్డి మరియు ఇంకొకతను నడిచి వచ్చారు.

**N** = జంగ చంద్రారెడ్డికి పరిస్థితిని వివరించాడు.
(BM) = బ్యాక్ గ్రౌండ్ మ్యూజిక్.
(బి.యం = మాటల్లేకుండా కేవలం మ్యూజిక్ ద్వారా చూపించడం.)

**JCR** = ఓ.కె.
ఇదంతా నాకు ముందే తెలుసు.
ఇది తీసుకో (లాప్‌టాప్ కంప్యూటర్‌ను ఇచ్చాడు)

**N** = తీసుకున్నాడు.

**JCR** = ఇందులో మొత్తం ఉంది.

**N** = Thanks అన్నా....!
చంద్రారెడ్డి మరియు మరొకతను ధరించిన టీషర్టులను ఆసక్తిగా, ఆశ్చర్యంగా చూశాడు.
(టీషర్టులపై www.world2015.org అని ఉన్నది).
ఇదేంటి ?

**JCR** = మన ప్రపంచం. 2015 ప్రపంచం తమ్ముడూ....!
మొత్తం ఇందులోనే ఉన్నది. ఇది నా స్వంత వెబ్‌సైట్.

**N** = నాకు చూపించవా ?

**JCR** = చూపిస్తాను.

**N** = ఇతనెవరు ?

**JCR** = సతీష్.... నాకు అత్యంత నమ్మకస్తుడు.
హార్డ్ వర్కర్,
= ఈ వెబ్‌సైట్ బాధ్యతలు మొత్తం ఇతనికే అప్పజెప్పాను.
సతీష్...! చూపించు.

**Sathish** = లాప్‌టాప్ ఓపెన్ చేసి (www.world2015.org) చూపించాడు.

**N** = (ఆశ్చర్యపోయి....)
వామ్మో....
ఈ ప్రపంచాన్ని మామూలుగా వదిలేలాలేవు.

**JCR** = వదలను.
వదిలిపెట్టే సమస్యే లేదు.

N = వదలొద్దు.

వీళ్ళెవరినీ వదలొద్దు.

(నిలబడిన వారిని చూపించి)

(రెండు క్షణాల తర్వాత)

మరి నా సంగతి....

JCR = తమ్ముడూ...!

ఈ ప్రపంచంలో నేను ఉన్నంతవరకు సినిమాహీరోవి అయినా,

రియల్ హీరోవి అయినా నువ్వే నెం. 1.

నిన్ను అధిగమించడం ఎవరివల్లాకాదు.

N = (చాలా సంతోషపడ్డాడు)

Thanks అన్నయ్యా...!

**'స్క్రీన్‌పై పేర్లతోపాటు, టైటిల్ నేమ్ ప్రత్యక్షం'**

**'టైటిల్ ఇప్పుడే బహిర్గతం చేయను.**

**చాలా గొప్పగా ఉన్నది. ఇప్పడే లీక్ చేయడం ఇష్టం లేదు.**

*వ్రాసినవారు:*

**జె. చంద్రారెడ్డి**

(www.world2015.org)

తేది: 06-03-2009.

తేది: 06-03-2009.

# Scene No : xxxx

**V** = (జూనియర్ నందమూరి తారక రామారావు వద్దకు ఆవేశంగా వచ్చి)

నువ్వేదో పెద్ద పోటుగాడివనుకుంటున్నావా? బచ్చాగాడివి.

నిన్నేమైనా చేయాలంటే నాకు 'బబుల్‌గమ్' నమిలి ఉమ్మినంత పని.

నీ పనేదో నువ్వు చేసుకోక ఎందుకురా నీకు ఇవన్ని ?

ఇప్పటికీ ఈ ప్రపంచానికి నేను బాస్ లాంటోడిని.

ఏ విషయంలోనైనా ఈ ప్రపంచంలో ఎవరికీ అందనంతస్థాయిలో ఉన్నాను.

నేనే కింగ్‌మేకర్. నువ్వు 'కిల్లీమేకర్'వి కూడా కాలేవు.

**N** = తప్పు...., తప్పు.... నా కంటే చిన్నపిల్లాడిలా చాలా తప్పుగా మాట్లాడావు.

నీకొక చిన్న సామెత చెప్తాను. (విను)

నీలాంటోడే ఒకడు విమానంలో ప్రయాణం చేస్తూ అనుకుంటున్నాడట.

హాయిగా ప్రయాణం చేస్తున్నాను. ఆకాశంలో ఉన్నాను. ఎవరికీ అందనంత ఎత్తున(లో) ఉన్నాను. ధనవంతుడిని. నేను ఈ ప్రపంచంలో కింగ్ అనుకున్నాడట. కానీ చిన్న విషయం మరిచిపోయాడు.

విమానం నడిపేటోడు జూనియర్ నందమూరి తారక రామారావు.

ఆ విమానాన్ని సముద్రంలో కూల్చాలన్నా, ఆకాశంలో పేల్చివేయాలన్నా, సురక్షితంగా నేలపై ల్యాండ్ చేయాలన్నా జూనియర్ నందమూరి తారక రామారావుకే సాధ్యం.

కూల్చినా, పేల్చినా బెలూన్ సహాయంతో నన్ను నేను రక్షించుకోగలను.

ఇప్పటికైనా నువ్వు మారి తీరాల్సిందే. మాతో కలవాల్సిందే. మాలో ఒకడిగా మామూలు మనిషిగా జీవించాలి.

కుంభకోణాలు చేసిన నువ్వు లంబకోణాల్లో ఆలోచించకుండా మా కోణంలోకి రావాలి.

లేదంటే నీ కుంభస్థలం కుదేలవుతుంది.

**V** = నువ్వెవ్వడివిరా ? నా ఇష్టం. నాకు నచ్చిందే చేస్తాను. నచ్చినట్లు ఉంటాను.

**N** = ఆ కాలం పోయింది. నీకు నచ్చిన మార్గంలో అందరు రారు. అందరికి నచ్చిన మార్గంలోకి నువ్వు రావాలి.

మారితే మనుషుల జాబితాలో, మారకపోతే స్మశాన జాబితాలో ఉంటావు.

బబుల్‌గమ్ కాదు నాతో పెట్టుకుంటే బాంబును నమిలినట్టే.

**V** = (కోపంగా)

చూద్దాం, ఏం జరుగుతుందో...!

(అక్కడినుండి వెళ్ళిపోయాడు)

**(ఫైట్)**

*వ్రాసినవారు:*

**జె. చంద్రారెడ్డి**

(www.world2015.org)

తేది: 06-03-2009.

తేది: 06-03-2009.

# Scene No : xxxx

**(ఒక పెద్ద బిల్డింగ్‌లోని హాలులో విలన్లు అందరు రౌండ్‌గా కూర్చున్నారు. వారి మధ్యలో జూనియర్ నందమూరి తారక రామారావు నిలబడ్డాడు).**

**V** = బురదలో అడుగుపెట్టావు. అంటుకుంటుంది, జాగ్రత్త.

**N** = బురదకాదు. మట్టి.
మట్టిలో అడుగుపెట్టాను.
స్వచ్ఛమైన మట్టిలో....
మట్టిలోనే పుట్టాను. ఈ మట్టిలోనే కలిసిపోతాను.
మీరు ఊబిలో దిగబడుతున్నారని భయపడుతున్నారా ?

**V - 2** = భయమా!
మాకా!
మేము మహాశక్తివంతులం.
నువ్వొక మామూలు వ్యక్తివి.
చీమను నలిపినట్లు నలిపేస్తాం.
అతి చేయకు అడ్రస్ లేకుండా పోతావు.
మేము తలచుకుంటే 'నందమూరి తారక రామారావు' అనే పేరే క్వశ్చన్ మార్కులో పడుతుంది.

**N** = ఏమీ పీకలేరు. నన్నేమీ పీకలేరు.
చరిత్రను మరిచి మాట్లాడుతున్నావు.
ఒక అబ్రహంలింకన్
ఒక మహాత్మాగాంధీ
ఒక ఇందిరా గాంధీ
ఒక రాజీవ్ గాంధీ ....
ఇలాంటి చాలామంది మహాశక్తివంతులు మామూలు వ్యక్తుల చేతుల్లోనే.. అయిపోయారు.
పైకి వెళ్ళిపోయారు.
~~ఖర్చైపోయారు.~~
చరిత్ర చెప్పిన సత్యం.
ప్రపంచ చరిత్రలో ఇది చెడు మరియు భాదపడాల్సిన విషయం.
మీరంతా లుచ్చానా కొడుకులు.
మిమ్మల్ని ఏమైనా చేయాలంటే నాకు పెద్ద మ్యాటరే కాదు.

**V - 3** = ప్రపంచంలో జనాలందరు మల మల మాడి చస్తారు.
మేము మాత్రం హ్యాపీగా, హాయిగా ఉంటాము.
(వెకిలి నవ్వు నవ్వుతూ) నువ్వు కూడా.... ఫువ్...

**N** = గుర్రుగా విర్రవీగకండి.

గుట్టు చప్పుడుగాకుండా ఖర్చయిపోతారు.

**V - 4 =** ఇంకా కొద్ది రోజులే.

జనాలు ఒక్కొక్కరు కుక్క చావు చస్తుంటే మా కండ్లు సంతోషిస్తాయి.

చెప్పలేనంత బాధతో అలమటించిపోతారు.

ఆకలి, ఆకలి అని వాళ్ళు పెట్టే ఆర్తనాదాలతో ప్రపంచం దద్దరిల్లుతుంది.

ఆకలి కేకలు వేస్తారు.

కుక్కల కంటే హీనంగా చస్తారు.

అందరూ చస్తారు.

ఇంకా కొద్ది రోజులే.

**N =** మీకు కొద్ది రోజులు అవసరం.

నాకు 24 గంటలు చాలు,

'24' గంటల్లో... కేవలం '24' గంటల్లో మీ బ్రతుకు బస్టాండ్ చేసి మిమ్మల్ని ప్లాట్‌ఫామ్‌మీద నిలబెట్టకపోతే నా పేరు జూనియర్ నందమూరి తారక రామారావు కాదు.

సాక్ష్యాధారాలు లేకుండా చట్టాన్ని, న్యాయాన్ని దాటి కొడతాను.

మీలో సగం మంది గుండె ఆగిపోయేచస్తారు.

విడిచిపెట్టను.

మిమ్మల్నెవరినీ అస్సలు వదలను.

24 గంటలే... సరిగ్గా 24 గంటలే... మైండిట్.

**V - 5 =** (నందమూరి తారక రామారావు అక్కడి నుండి వెళ్ళిపోయిన తర్వాత)

(మిగతా విలన్లతో..)

వీడిని ఎంత తొందరగా పైకి పంపిస్తే మనకు అంత మంచిది.

**(ఫైట్)**

*వ్రాసినవారు:*

**జె. చంద్రారెడ్డి**

(www.world2015.org)

# Scene : XYZ

**Jr. NTR** = తన చేతిలో చావుదెబ్బలు తిన్న రౌడీలందరినీ విలన్ల వద్దకు (Van, Lorry or Truck లో) తీసుకువచ్చి,

(విలన్లతో) ; అరేయ్...! చేతగాని సన్నాసి చవట దద్దమ్మల్లారా...!

మీకు ముందే చెప్పాను. ఏమీ పీకలేరని, నన్నేమీ పీకలేరని... అయినా వినలేదు.

ఇప్పుడేమైంది... వీళ్ళందరూ... (రౌడీలు) ఎందుకు పనికిరాకుండా అయిపోయారు.

చివరకు సంసారానికి కూడా... ఛ్ఛ... నాకయితే డౌటే...!

ఇప్పుడు మళ్ళీ చెప్తున్నాను.

మీరు స్కెచ్ వేయడంలో స్టూడెంట్స్ అయితే,

నేను మాస్టర్‌ని రా...!

ఈ ప్రపంచంలో నేనే నెం. 1 స్కెచ్ మాస్టర్‌ని రా...!

ఒక్క స్కెచ్‌కు ఒక్కడిని లేపడం తెలుసు.

ఒక్క స్కెచ్‌కు లక్షమందిని లేపడం తెలుసు.

ఒక్క స్కెచ్‌కు కోటిమందిని లేపడం తెలుసు.

ఒక్క స్కెచ్‌కు ప్రపంచంలోని మొత్తం మందిని లేపడం తెలుసు.

ఒక్క స్కెచ్‌కు ప్రపంచం మొత్తం స్మాష్ చేయడం తెలుసు.

లేపడమే పని.... ఇంకేం పని లేదనుకుంటే....

లేపడం మాత్రమే పనిగా పెట్టుకుంటే మన ప్రపంచంలో ఒక్కడు...

ఒక్కడంటే, కనీసం ఒక్కడు కూడా మిగలడు.

బ్రతకడం కోసం, మంచిగా బ్రతకడం కోసం అరాటపడే వ్యక్తినిరా!

అందుకే అడ్డమైన స్కెచ్‌లు వేయట్లేదురా...!

V = (వేరే విలన్‌తో) అన్నా....!

వీడిని తొందరగా లేపేయకపోతే మనకు నిద్రలు పట్టేటట్లు లేవు.

టెన్షన్‌తో ఓ మెడికల్ షాపు, వైన్‌షాపు మెంటేన్ చేయాలి.

V - 2 = ఎలా లేపడం ? వీడు ఫైటింగ్‌లో కూడా సూపర్ ఫాస్ట్‌గా ఉన్నాడు.

ఫైటింగ్‌లో హాలీవుడ్ హీరోల్నే మించిపోయాడు.

మామూలు వాళ్ళతో వీడిని లేపడం సాధ్యం కాదు.

సఫరేటుగా తెప్పించాలి, ప్రత్యేక ఏర్పాట్లు చేయాలి.

Jr. NTR = (విని) ఏంట్రా..!

లేపేస్తారా?

వెదవసోది ఆపి, చేతనైతే, దమ్ముంటే, మగాళ్ళైతే, లేపగలిగే సత్తా ఉంటే లేపేయండిరా.

అనకండి.

వినపడేలా మాట్లాడకండి.

లేపేయండి.

అంతేగాని.... లేపేయ్యాలి – లేపేస్తాం – లేపేస్తాం – అంటే లేపేయ్యడానికి మీలో ఒక్కడు కూడా మిగలడు.

బి.పి. లేపకండిరా..... స్కెచ్ వేయాలనిపిస్తుంది.

మీది కుక్కబుద్ధిరా... మీరు మారరురా.

మీ కోసం ఓ స్కెచ్ వేయాల్సిందే... వేస్తా... వేస్తా....

ప్రపంచంలో మీలాంటోళ్ళు ఒక్కరు కూడా మిగలరు. శవాల లెక్కలు పెట్టుకోలేక బి.పి.లు లేపి గుండె పగిలే మీలాంటోళ్ళు సగం మంది చస్తారురా.

అట్లాంటి స్కెచ్ వేస్తాను.

తప్పక వేస్తా.... తప్పదు.... ప్రపంచానికి అవసరం కూడా...

(అనుకుంటూ అక్కడి నుండి వెళ్ళిపోబోయి, నాలుగు అడుగులు వేసి, ఆగి....... వెనక్కితిరిగి)

- ❖ బుల్లెట్ ప్రూఫ్.... బాంబ్ ప్రూఫ్ వాహనాల్లో తిరుగుతున్నామనుకుంటున్నారేమో!
- ❖ వెళుతున్న వాహనాలు, వెళుతున్నట్టే లేచిపోతాయ్.

రెప్పపాటులో...

కళ్ళు మూసి తెరిచేలోగా అంతా జరిగిపోద్ది.

- ❖ సినిమాల్లో 40 పీట్లే లేస్తాయి. మీ వెహికిల్స్ ‘80’ పీట్లు ఎత్తు ఎగిరి, తునకాతునకలవుతాయి.
- ❖ మీ బాడీల్లో ఏ ముక్క ఎవడిదో అర్థంగాకపోవాలె. శవాల లెక్కలే దొరకవు.
- ❖ ఖబడ్దార్.
- ❖ ప్రపంచానికి అవసరంలేని మీ ప్రైవేటు లిమిటెడ్ కంపెనీని లేపేస్తా, స్మాష్ చేస్తా.

*వ్రాసినవారు:*

**జె. చంద్రారెడ్డి**

(www.world2015.org)

తేది: 06-03-2009.

# 'మన ప్రపంచం చాలా గొప్పది'
# 'మనమందరం మంచి మనుషులం'

మనుషులు ఎంత అదృష్టవంతులో అదే స్థాయి దురదృష్టవంతులు, మనుషుల్లో మార్పు,జరుగుతున్నటువంటి అత్యంత వేగవంతమైన అభివృద్ధితో పాటు అదే స్థాయిలో రోగాలు పెకుగుతున్నవి. మనుషుల ఆయుష్షు (జీవిత కాలం) నానాటికి తగ్గిపోతున్నది.

పెన్ను, పుస్తకం,కంప్యూటర్ నుండి......................మొబైల్‌ఫోన్, హెలీకాప్టర్,విమానం వరకు సకల సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయి. మనుషులు సకలబోగభాగ్యలను అనుభవిస్తున్నారు.

క్లబ్‌లు, నైట్‌క్లబ్‌లు,పబ్‌లు,డిస్కోథెక్‌లు.....................మందు, విందు, పొందులు అన్ని అనుభవిస్తున్నారు. వీటితో ఎంతసుఖపడుతున్నారో, సంతోషిస్తున్నారో అదేస్థాయి రోగాలతో మానసికవేదనను అనుభవిస్తున్నారు.

డ్రైనేజీ వాటర్‌తో పండిన పంటల్ని, కూరగాయల్ని మనం తింటున్నాం. ఎరువులతో పండిన పంటల్ని మనం తింటున్నాం. మనం తినే తిండి, త్రాగేనీరు, పీల్చేగాలి,నివసిస్తున్న వాతావరణం, బ్రతుకుతున్న పరిసరాలు..................మొదలగునవి అన్ని కలుషితం అయ్యాయి. మనం వాడుతున్నటువంటి వస్తువుల వల్ల విపరీతమైన నష్ట. పర్యావరణం తీవ్రస్థాయిలో దెబ్బతింటున్నది.

వాహనాల కాలుష్యం పెరిగిపోయింది. మొబైల్ ఫోన్లు,కంప్యూటర్ల వినియోగం పెరిగింది. సెల్‌టవర్ల సంఖ్య పెరిగింది. వీటి వల్ల వెలువడే రేడియేషన్ వల్ల మనుషుల ఆరోగ్యానికి హానికరం. ప్యాక్టరీల నుండి వెలువడే రసాయన వ్యర్థాలు (సేప్టీజోన్‌లో) మనుషులు నివసించే సురక్షితప్రాంతాల్లోని నీటిలో కలవడం వల్ల..........మొదలగు వాటిద్వారా ప్రజలకు తీవ్ర స్థాయిలో నష్టం.

ఒక వ్యక్తి పొగను పీల్చి (సిగరెట్,బీడి,చుట్ట..) గాలిలోకి వదలడం వల్ల ఆ గాలిని కొంతమంది పీల్చుతున్నారు. కొంతమంది సిగరెట్ల పొగను పీల్చి గాలిలోకి వదలడం వల్ల ఆ గాలిని చాలామంది పీల్చుతున్నారు. చాలా మంది సిగరెట్ల పొగను పీల్చి గాలిలోకి వదలడం వల్ల ఆ గాలిని ప్రపంచంలో ఉన్నవారందరూ పీల్చుతున్నారు. చివరకు ఏమౌతుంది..? భవిష్యత్‌లో ఏం జరుగబోతోంది..? నానాటికీ పెరుగుతున్న పొగరాయుళ్ల సంఖ్య వల్ల వాతావరణ కాలుష్యం పెరిగి ప్రజలకు అపారనష్టం జరుగడం మాత్రం ఖాయం.

చెడు అలవాట్లను పూర్తిగా మానుకోవల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఆరోగ్యమే మహాభాగ్యం. ఆరోగ్యాని మించిన ఆస్థిపాస్తులు లేవు. ప్రపంచంలో అన్నింటికంటే అత్యంత విలువైనది మరియు వెలకట్టలేనిది మనిషి ప్రాణమే.

మన ప్రపంచాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మంచి మనుషులమైనటువంటి మనలోని ప్రతీ ఒక్కరిపైన ఉన్నది. బాధ్యతను మరిస్తే హయిగా బ్రతకలేం అనే నిజాన్ని మరచినట్టే.

**పర్యవరణ పరిరక్షణకు మొక్కలు నాటడం ఎంతో శ్రేయస్కరం**

**ప్రతి వ్యక్తి ప్రతిరోజూ పెట్టే వృధా ఖర్చును తగ్గించి, పేదలు,వృద్ధులు, అనాదలు, వికలాంగులు, పేద విద్యార్థులు మొదలగు వారికి సహాయం చేస్తే ప్రపంచం సగం మారినట్టే.**

*వ్రాసినవారు:*

**సతీష్ గాదర్ల**

(www.world2015.org)